శ్రీశైలం తరలిన గణనాథులు

గచ్చిబౌలి: ఐటీ కారిడార్ నుంచి శ్రీశైలానికి గణనాథులు తరలి వెళ్లారు. రాయదుర్గం, గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్, మియాపూర్ ప్రాంతాల నుంచి శ్రీశైలం, నాగార్జునసాగర్, హుస్సేన్‌సాగర్‌లో నిమజ్జనం చేశారు. శనివారం మధ్యాహ్నం భక్తులు ఊరేగింపుగా గణనాథులతో వెళ్లి శ్రీశైలంలో 8 విగ్రహాలు, నాగార్జున సాగర్‌లో 6 విగ్రహాలు, ఏడుపాయలలో 4 విగ్రహాలు, హుస్సేన్‌సాగర్‌లో 29 విగ్రహాలు నిమజ్జనం చేశారు. ఆదివారం, గురువారం, శుక్రవారం స్థానికగంగా ఉన్న చెరువులలో ఎక్కువగా నిమజ్జనం చేశారు. రాయదుర్గంలోని మల్కం చెరువులోను 2600 విగ్రహాలు నిమజ్జనం చేయగా, శనివారం దాదాపు 500 విగ్రహాలను నిమజ్జనం చేశారు. భక్తుల కోలాహలంతో చెరువుల పరిసరాలు సందడిగా మారాయి.

యోగా పోటీల్లో విద్యార్థిని ప్రతిభ


విద్యార్థిని హన్సిని

రాయదుర్గం: అంతర్ పాఠశాలల రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో గచ్చిబౌలిలోని హెచ్‌సీయూ క్యాంపస్ స్కూల్ విద్యార్థిని సత్తా చాటారు. క్యాంపస్ స్కూల్‌లో 6వ తరగతి చదివే హన్సిని యోగాసనాలు వేస్తూ తన ప్రతిభ చాటడంతో అంతర్‌పాఠశాలల పోటీల్లో రెండవ స్థానం పొందారు. ఆమె రంగారెడ్డిజిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. రకరకాల యోగా విన్యాసాలు చేస్తూ తనదైన శైలిలో యోగాసనాలు హన్సిని వేసింది. ఆమెను క్యాంపస్ స్కూల్ ప్రిన్సిపాల్ మురళి, యోగా కోచ్ సతీష్‌గౌడ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. భవిష్యత్‌లో మరింతగా రాణించాలని ఆమెకు మెడల్, సర్టిఫికెట్‌ను అందించారు.

వీధిదీపాలు వెలగడం లేదు


నానక్‌రాంగూడ రేషన్‌షాప్ వీధిలోని విద్యుత్ స్తంభం

రాయదుర్గం: నానక్‌రాంగూడలోని రేషన్‌షాప్ వీధిలో వీధిదీపాలు వెలగడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వారం రోజులుగా వీధిలోని ఏడు స్తంభాలు విద్యుత్ బల్బులు ఉన్నా.. అవి వెలుగడం లేదని వారు పేర్కొన్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి తీసుకొచ్చినా ఫలితం లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో అధికారుల దృష్టికి తీసుకొస్తే వెంటనే వీధిదీపాలు వెలిగేలా చేసేవారని, కానీ నేడు పట్టించుకోవడం లేదని, ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసినా.. ఫలితం లేకుండా పోతోందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా వెంటనే స్పందించి వెంటనే వీధిదీపాలు వెలిగేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం తదితరులు

కూకట్‌పల్లి: నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు. రంగధాముని చెరువు వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే దాదాపు 14 వేల విగ్రహాల నిమజ్జనం పూర్తయిందన్నారు. అధికారులు కూడా ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్, తాగునీరు, విద్యుత్, క్రేన్లకు సంబంధించిన ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీశ్ ఆరోరా, మాజీ కార్పొరేటర్ పగుడాల బాబూరావు, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.


ఘనంగా బొడ్రాయి పూజలు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ, వట్టినాగులపల్లిలో బొడ్రాయి వార్షిక పూజలను శనివారం ఘనంగా నిర్వహించారు. బొడ్రాయిని ప్రతిష్ఠించి రెండు సంవత్సరాలు కావటంతో శనివారం గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ సి.హెచ్.అనంతరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యు డు జి. నగేష్ యాదవ్ మాట్లాడుతూ... గ్రామా న్ని సుభిక్షంగా ఉంచటంతో బొడ్రాయి ప్రధానమైందని, గతంలో ఉన్నది భూమిలోకి కూరుకు పోవటంతో రెండు సంవత్సరాల క్రితం కొత్తది ప్రతిష్ఠించామన్నారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.


మాదాపూర్ దుర్గం చెరువు వద్ద ..


గోపన్‌పల్లిలోని యూత్ అసోసియేషన్ గణేశుడి వద్ద పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు


మియాపూర్‌లోని ప్రగతినగర్‌కాలనీలో.. ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రవికుమార్‌యాదవ్



మాదాపూర్ దుర్గం చెరువు వద్ద ..


ఎటుచూసినా విగ్రహాల కోలాహలం

11 రోజుల పాటు విశేష పూజలు

మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో యువత సందడి



పార్వతీసుతునికి ఘన వీడ్కోలు

గౌరీ తనయుడికి భక్తజనం ఘన వీడ్కోలు పలికింది. 11 రోజుల పాటు విశేష పూజలందుకున్న ఏకదంతుడికి బై బై అంటూ గంగమ్మ ఒడికి చేర్చారు. మేళతాళాలు, దప్పు చప్పుళ్లు, యువత కేరింతలు, గణపతి బొప్పా మోరియా అంటూ నినాదాల హోరు నడుమ ప్రత్యేక వాహనంపై కొలువుదీరిన పార్వతీసుతుడు గంగమ్మ చెంతకు పయనమయ్యాడు. దారులన్నీ ట్యాంక్‌బండ్ వైపే.. ప్రతి అడుగూ హుస్సేన్‌సాగర్ తీరానికే. ఎటుచూసినా వినాయక నిమజ్జన కోలాహలమే కన్పిస్తుంది. శోభాయాత్ర ర్యాలీలు, స్వాగత వేదికల వద్దకు పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేసి గణనాథులను దర్శించుకున్నారు.

– శేరిలింగంపల్లి జోన్ బృందం


లింగంపల్లిలో కోలాహలంగా శోభాయాత్ర

జోరుగా లడ్డూల వేలం పాట

గణేశ్ నిమజ్జనాలు సందర్భంగా లడ్డూల వేలం పాటలు స్థానికులు పోటీపడి పాడుతుంటారు. గణేశ్ లడ్డూను కొనుగోలు చేస్తే అంతా మంచే జరుగుతుందనే అభిప్రాయం అందరిలోనూ ఉండడంతో పోటీ ఏటేటా పెరుగుతూ పోతోంది.

– శేరిలింగంపల్లి జోన్ బృందం


మియాపూర్ గురునాథం చెరువుకు నిమజ్జనం కోసం తరలుతున్న గణేశుడు


నానక్‌రాంగూడలో దీక్షిత.. రూ.72వేలు


చందానగర్ సీబీఆర్ ఎస్టేట్‌లో గణేశుడి పూజల్లో ఎమ్మెల్యే గాంధీ



మియాపూర్ గురునాథం చెరువు కోనేరులో నిమజ్జనం

గోపిచెరువులో ..




గచ్చిబౌలిడివిజన్‌లోని గణేశుడి వద్ద కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, నిర్వాహకులు

తారానగర్‌లో ..



దీపావళి కానుకగా జీఎస్టీ సంస్కరణలు

హఫీజ్‌పేట్ బీజేపీ అధ్యక్షుడు జితేందర్

చందానగర్: ప్రజలకు దీపావళి కానుగా ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ సంస్కరణలను అందించిందని హఫీజ్‌పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు జితేందర్ పేర్కొన్నారు. హఫీజ్‌పేట్ డివిజన్ మదీనాగూడలో ప్రధాన చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సంస్కరణలతో ప్రజలకు నిత్యం అవసరమయ్యే వస్తువుల ధరలన్నీ తగ్గించడానికి యత్నించడం అన్ని వర్గాలను సంతోషంలో ముంచెత్తిందన్నారు. ఈ నిర్ణయాన్ని అందరూ స్వాగతిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేశ్‌యాదవ్, అజిత్‌సేనాపతి, రమణయ్య, సత్యనారాయణరాజు, ప్రసాద్ పాత్రో, రాజు, సురేష్, శ్రీనివాస్, నర్సింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు.


మదీనాగూడలో ప్రధాని చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆలయాల అభివృద్ధికి సహకారం

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: దేవాలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సిద్ధి వినాయక ఆలయంలో స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆలయ అభివృద్ధికి అన్ని విధాలా సహకారం ఉంటుందన్నారు. కార్యక్రమంలో బీడీఎల్ సీఐ విజయ్ కృష్ణ, సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్‌రెడ్డి, వడ్డే కుమార్ పాల్గొన్నారు.

పటాన్‌చెరు: ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని రుద్రారం గ్రామంలో సిద్ధి గణపతి దేవాలయంలో వినాయక ఉత్సవాలను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వార్షిక బ్రహ్మోత్సవాల ముగింపు కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పల్లకీ సేవ, రథోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్‌రెడ్డి, ఆల య కమిటీ చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పీఏసీఎస్ అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు తెలపండి

జిన్నారం (పటాన్‌చెరు): గుమ్మడిదల మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ఓటరు జాబితాలను గ్రామ పంచాయతీలు మండల అభివృద్ధి కార్యాలయాల్లోని నోటీసు బోర్డులలో ప్రదర్శించాలని ఎంపీడీఓ ఉమాదేవి పేర్కొన్నారు. ప్రచురించిన జాబితాలకు సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత గ్రామపంచాయతీ, మండల పరిషత్ కార్యాలయంలో ఈ నెల 8వ తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు ఇవ్వాలని సూచించారు.

ఆటల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానం

అత్తాపూర్: అత్తాపూర్‌లోని రఘువీర భక్త సమాజం ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆటల పోటీలను ని ర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సమాజం చైర్మన్ ఎస్.హనుమంత్ రెడ్డి, అధ్యక్షుడు శంకరయ్య గౌడ్, సభ్యులు కొండకల్ ప్రభాకర్‌రెడ్డి, టి.రాఘవరెడ్డి, బి.శ్రీనివాస్‌గౌడ్, ఎం.గోవర్ధన్ రెడ్డి, భాస్కర్‌గౌడ్, మల్లికార్జున్‌గౌడ్, రవీందర్ గౌడ్, బి.జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం రఘువీర భక్త సమాజం ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను నిర్వహించారు.

ముసిగిన నిమజ్జనోత్సవం

బండ్లగూడ: గణేశ్ విగ్రహాల నిమజ్జనోత్సవాలు సురక్షితంగా... ప్రశాంతంగా నిర్వహించామని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర అన్నారు. శనివారం ఉదయం కార్పొరేషన్ పరిధిలోని గణేశ్ నిమజ్జనాల కేంద్రాలైనా పీరంచెరువు, కిస్మత్‌పూర్‌లోని ఈసీ వాగులను ఆయన సందర్శించారు. గణేశ్ ప్రతిమల నిమజ్జన ప్రక్రియను పరిశీలించారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన




మాదాపూర్: కళాకారులు కూచిపూడి నృత్యంతో అలరించారు. మాదాపూర్లోని శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం మోహన మురళి మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ గురువు తిరునగరి లలిత శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. గణేశ స్తుతి, వినరో భాగ్యము, సుధా బ్రహ్మ, పరమ పురుషుడు, బ్రహ్మమొక్కటే, జనుత శబ్దం, జగడపు, వినాయక కౌతం, శ్రీమన్నారాయణ, గరుడగమనా అంశాలను హితవి, మహతి, కౌశిక దుర్గ, శ్రీనిధి, చిన్మయి, అక్షిత, ప్రసూనా, సాయి సన్నిధి, ప్రణవ శ్రీ, జాహ్నవి, త్రిశిక, సంజన, పూజిత తదితరులు ప్రదర్శించి మెప్పించారు. కళాకారులు ఉమా శంకర్, ప్రీతి ఆనందరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



దేవాలయ అభివృద్ధికి చేయూత

మణికొండ: పుప్పాలగూడ రెవెన్యూ పరిధిలో ఉన్న భూ మహాలక్ష్మి దేవాలయం అభివృద్ధికి మణికొండ మున్సిపాలిటీ వాసవి కపుల్స్ క్లబ్ తన వంతుగా ఆర్థిక సాయం అందించింది. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న క్లబ్ జిల్లా గవర్నర్ డాక్టర్ అనంతం చేతుల మీదుగా రూ. 25 వేలకు సంబంధించిన చెక్కును అందజేశారు. దేవాలయంలో నూతన ఫ్లోరింగ్ పనులకు వాటిని వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ... తమ వాసవి సంస్థలు ప్రజాశ్రేయస్సును కోరి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. దేవాలయాల నిర్మాణాలు, అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తున్నామన్నారు.